# పరాజితులు



అనార్కలీ జీవితభాను డస్తమించాడు. సజీవ సమాధి జరిగిపోయింది. వికసించే దానిమ్మ మొగ్గ పుష్పించి ఫలించకనే సమసిపోయింది. యువజన హృదయాలు ఉసూరుమన్నాయి. ప్రణయజీవులు పరితపించారు. పెద్దలు పెదవి విరిచారు.

సలీం సంతాపం అక్బరుకు ఆందోళన కలిగించక పోలేదు. కాని, రాజనీతి ధాతికంటె కఠినం.

ఆర్ద్రంగా, ఆలోచనా రహితంగా, అర్ధనిమీలిత నేత్రుడై నిలిచాడు అక్బర్. స్వగతంలో గతం పలకరించినట్లయింది. ఎన్నో శిథిల ప్రేమికుల జంటరూపాలు మనోఫలకంమీద మసకగా కన్పించాయి. మరుక్షణం అతని కన్నులముందు అంధకారం ఆవరించింది.

మోసాన్ని మోసంతో నిర్జించవచ్చు. కాని నిజాయితీని? అందుకు కూడా మోసమే ఆధారం చేసుకొన్న వ్యక్తి ఉత్తముడైతే? లక్ష్యసాధన జరగివచ్చు. కాని సాఫల్యం సిద్ధించదు. ఆత్మసంఘర్షణ జనిస్తుంది.

ఆ తమస్సులో—బ్రహ్మతేజస్సుతో, అరుణారుణ నేత్రాలతో అతిభీకరంగా సాక్షాత్కరించిన దొక మానవమూర్తి! గుర్తించాడు అక్బర్. అప్రయత్నంగా అధరాలు కదిలాయి.

"క...కరుణానంద్!"

"హ్హహ్హహ్హా! ఎంతపని చేశావు జహాపనాహ్! ఐనా నీవల్లే మౌతుందిలే! నన్నుసురుపెట్టిన నాటి దోషం నీ అంతర్వేధిగావిధి నిరూపించిందికదూ?"

"నిజం — కాదు, కాదు. అదంతా కాకతాళీయం. దానికీ, దీనికీ ముడిపెట్టుకోవటం మూర్ఖం." ప్రయత్నపూర్వకంగా తనను తాను సంబాళించుకున్నాడు అక్బరు.

"పాదుషా! చేసినవారికి చెందినంతేనయ్యా."

"పరాక్! పాపాలూ, శాపాలూ పరమ చాదస్తులకేగాని నన్ను నమ్మించలేవు."

భ్రమ తొలగిపోయింది. నలువైపులా కలయజూసి అక్బరు నిట్టూర్పు విడిచాడు. మానవ ప్రయత్నానికి ఎదురు లేదనుకున్న తనను విధి వంచించింది. ఒక విషయంలో తానొకటి తలిస్తే దైవం మరొకలా జరిపించింది. గాయం మాసినా మాయంకాని మచ్చలా, మతిని వీడిపోని దుష్టస్మృతిగా పరిణమించిన ఆ ఘటన! అది జీవిత పర్యంతమూ దుస్సహవేదనామయ భావపర్యటన.

ఏలిక వాంఛ కెదురుచెప్పక ఆత్మత్యాగ మొనర్చిన సుధీర్, ప్రేమించినవానిని పొందలేక తద్వియోగం దుర్భరమై బలియైపోయిన లేజవ్వని కాదంబిని; విషాదవదనంతో సలీం; 'పురివిప్పిన నెమలి, అనార్కలి — అక్బరు కళ్లముందు కదిలారు.

భగవల్లీలలో తాను నిమిత్తమాత్రుణ్ణేనని ఎంత సమర్థించుకున్నా ప్రేమజీవుల దుష్పరిణామానికి తానేకారణభూతుణ్ణనే భావం హృదయ కుహరంలో స్థావరం ఏర్పరుచుకుంది.

అజేయుడైన అక్బరు అంతర్వాణిముందు ఓడిపోయాడు. అమరుల ఆత్మశాంతికై అల్లాను ప్రార్థించాడు.

## 2

నందనోద్యానవన కల్పకాలను తలపింపజేసే మనోహరవృక్షశాఖల మధ్య, నానావిధ సుగంధ పుష్పలతావృతమై, ఆరోగ్యకాంతులు విరజిమ్ముతూ అంతటా పరిశుభ్రంగా ఉన్న ఆ చిన్ని కుటీరమే కరుణానంద పండితుని నివాసగృహం. అందులో, వారి ఏకైక పుత్రిక కాదంబినితోనూ, తదితర శిష్యగణంతోనూ పవిత్రంగా జీవితాన్ని సాగిస్తుంటారు కరుణానంద పండితులు.

ఆయన సార్థక నామధేయులు. దయాప్రేమ సహనాలూ నీతినియమాలూ వారి కాప్తమిత్రులు. కాంతా కాంచన పదవీ వ్యామోహాలూ, దురాశలూ వారి కాజన్మవిరోధులు. కనుకనే కవీశ్వరుల ఘంటాలకందని దుగ్ధశుభ్ర సుందరి శారదాదేవి ఆయనను ఆశ్రయించింది. తనచల్లని హస్తాలతో ఆయన వాక్కులో అమృతరసా లొలికించి, తన కటాక్ష వీక్షణా లతనిమీదకు ప్రసరించింది. ఇంతెందుకు? కరుణానంద్ సర్వతోముఖ విజ్ఞాని. ఆయన నేర్వని విద్యగాని, పలుకని భాషకాని లేవు ఆ కాలంలో.

ఐనా, కరుణానంద్ నిరాడంబరుడు. అంతేగాదు నిర్భాగ్యుడుకూడా. లేకపోతే, అసమాన సుందరీ, అపరభారతీ, సకల శుభలక్షణ లక్షితురాలూ, నిరంతర పతిపద సేవాపరాయణా అయిన సాధ్వీమణిని, చిరకాల జీవిత సమభాగినిని, తన ధర్మపత్ని ఐన కాత్యాయనీదేవిని కోల్పోతాడా?

కాత్యాయని మరణంతో కరుణుని హృదయం బీటలు వారింది. కాత్యాయని సోదరుడైన కాశీనాథ్‌ను కాదంబినికి సంరక్షకుడుగా నియమించి, తీర్థయాత్రలు సేవించటానికి బయలుదేరాడు కరుణానంద్. కాశీనాథ్, ఢిల్లీలో అక్బరు ఆస్థానంలో ప్రధానోద్యోగి పదవిలో ఉన్నాడు. సోదరీ మరణ దుఃఖాన్ని కాదంబిని పెంపకంలో కాస్తయినా మరువ దలిచాడు.

కరుణానందుని పునరాగమనం కాశీనాథుని కానందం కలిగించింది. "సకల కళావిశారదుడూ, సర్వోపనిషద్వేదవేత్త తన బావగా"రని అక్బరు పాదుషాకు పరిచయం గావించాడు.

ఆశ్రితుల కష్టసుఖాలు గమనించి ఆదరించుటలో అక్బరు అద్వితీయుడు. సర్వవిధ మర్యాదలతో కరుణానందుని సత్కరించాడు చక్రవర్తి. బహుభంగుల ప్రజ్ఞావంతుడైన కరుణానందుని చూసి, ఆతని అసమాన పాండిత్య ప్రకర్షకన్గొని అక్బరు ఆనందాశ్చర్యాలు పొందాడు.

వసివాడిన భూజాలు వరుణాగమనంతో చివురులెత్తి వికసించినట్లు, అక్బరులో అంతర్లీనమై బలీయమైన ఒక కాంక్ష తిరిగి రేకెత్తింది. కరుణానందుని రాకతో అక్బరు ఆశాబీజం మొలకెత్తింది. ధనబలంతోగాని, భుజబలంతోగాని, పలుకుబడివల్లగాని, ధైర్య సాహస పరాక్రమాదులవల్లగాని నెరవేరని, ఏ ఇతర శక్తులచేత కూడా సాధ్యపడని—తీరని కోరిక!

## 3

సంప్రదాయానుసారంగా సర్వవిద్యాలంకృతుడై, సాటివారిలో మేటివీరుడై విరాజిల్లే అక్బరు పాదుషాకు ఒక విచిత్రమైన కోర్కె కలిగింది. భారతీయ వేదశాస్త్రాలుకూడా తాను అభ్యసించి పరిపూర్ణుడు కావాలని అక్బరు అభిలషించాడు.

**కె. ఎమ్. మాణిక్యశర్మ**

అతడు అభిమానించి, సన్మానించిన హిందూ ప్రజలో, ఉద్యోగులైనవారిలో, మాన్‌సింగు ప్రభృతులలో ఎవరికీ ఆ సామర్థ్యం లేకపోవటం చేత ఆ కోరిక తీరనే లేదు. ఐనా ప్రయత్నలోపం చెయ్యలేదు.

దేశ దేశాల పండితులూ రావించబడి అర్థితులయ్యారు. కానీ, పావన హిందూవేదాలు మహమ్మదీయులకు పఠనార్హం కావని నిష్కర్షగా చెప్పి నిందితులయ్యారు కొందరు. చక్రవర్తికి అవి చదువుకునే వయసు దాటిపోయిందనీ,ఇకయిప్పుడు చెప్పడం తమవల్ల కాదనీ నిరాకరించి నిష్కారపడినవారు మరికొందరు. తమకా వేదాలే రావని తప్పించుకున్నవారు అనేకులు. తుదకది పాదుషాకు తీరని కోరికే అయింది. నేడు కరుణానంద్ సందర్శనంతో, ఆయన పాండిత్య ప్రదర్శనంతో తన వాంఛ ఫలించే అవకాశం లభించినట్లయింది అక్బరుకు.

ఒకనాటి ప్రాతఃకాలంలో కరుణానందాశ్రమానికి అతి నిరాడంబరంగా వెళ్లాడు అక్బరు. సమీపించేకొలదీ ఆశ్రమంలోనుంచి గంభీర నాదంతో ఉపనిషద్వాణి వీనులకు విందుచేసింది.

"శన్నో మిత్రశ్శం వరుణః.శన్నో భవత్వర్యమా. శంన ఇన్ద్రో బృహస్పతిః. శన్నో విష్ణురురుక్రమః...సత్యమితి సత్యవచాదా ధీతరః" మరొక గొంతు — "ఓం దమశ్చ స్వాధ్యాయ. ప్రవచనే చ. శమశ్చ స్వాధ్యాయ ప్రవచనే చ... యశోజనేసానిస్వాహా...నన్మామవతు. తద్వక్తారమవతు. అవచు మాం. అవతు వక్తారం. ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః."

ఏక కంఠాలతోనూ, విడివిడిగానూ వల్లె వేస్తూ, తలొక పనసా చదివేస్తున్నారు శిష్యులు.

పరవశుడై వింటున్న పాదుషాను పరికించాడు కరుణానంద్.

"చక్రవర్తీ!" మెల్లిగా సంబోధించాడుకరుణ్.

ఏ పీఠికా లేక సూటిగానే పాదుషా "నాకీ ఉపనిషత్తులూ, వేదమూ చెప్పండి, స్వామీ! నా జన్మకి చరితార్థత కల్పించండి, మహాత్మా!" అని రాజఠీవి మరిచి కైమోడ్పుతో వేడుకొన్నాడు.

కరుణానందుని వదనం గంభీరముద్రాంకితమైంది. అక్బరు ప్రశ్నార్థకంగా వీక్షించాడు. అతి మృదువుగా కరుణానంద్ "దేనికైనా పాత్రాపాత్రతలనేవి కలవుగదా, రాజా!" అన్నాడు.

ఆశతో అర్థిస్తే తిరస్కారం! అక్బరు ఆర్ద్ర నేత్రాలు ఆగ్రహాకళ నొందాయి. సకలైశ్వర్య సంధాతకే అపేక్షించినది నిరాకరించబడింది!

"నా అభిలాష ఎంతో శ్లాఘనీయంకదా! నన్ను అయోగ్యుడంటున్నారా?"

"మన్నించండి, మహారాజా! 'ఆకారసంపద ననుకరించిన విద్య కుల శీల రూపానుగుణముగాను' అని ఆర్యోక్తి."

ఆపాదమస్తకం కోపంతో కంపించిపోతూ, "యావద్భారత చక్రవర్తి అక్బరు పాదుషా మీ అడుగులమీద పడి అర్థించినాడనా మీ అహంకారం? తుదిసారి పృచ్ఛిస్తున్నాను. కాదు, వేడుకుంటున్నాను. కాంక్షతో వచ్చిన నా కోర్కె సఫలీకృతం గావించరా?"

పాదుషా ప్రశ్నకు చలించని కంఠస్వరంతో చాల మెల్లిగా అన్నాడు కరుణానంద్: "అది నియమవిరుద్ధమైన పని, మహారాజా! శాస్త్రాలకే కళంక మాపాదించేదికూడా...."

అతని మనోదార్ఢ్యానికి ఆశ్చర్యపోయారు అచటివారు. విఫల మనోరథుడైన అక్బరు పొంగే ఉద్వేగాన్ని అపుకుంటూ, "సార్థకనాములైన మిమ్ము మరి అడగటం హాస్యాస్పదం. ఇక మేం వెళతాం" అని జవాబు కెదురు చూడకుండా వెనుదిరిగిపోయాడు.

అతను వెళ్లినవేపే చూస్తూ విషాదంగా నిట్టూర్పు విడిచాడు కరుణానంద్.

## 4

ఈవిధంగా జరిగిన కొన్నినాళ్లకు అలవాటు ప్రకారం నదీస్నానానికి వెళ్లాడు కరుణానంద్. అక్కడ ఒక పన్నెండేళ్ల బాలుని చుట్టూ జనం మూగి ఉండటం, ఆ పిల్లవాడు వెక్కి వెక్కి ఏడుస్తూండటం చూసి దగ్గరికి వెళ్లి పరిశీలించాడు.

నఖశిఖ పర్యంతం ముసుగుతో ఒక వ్యక్తి క్రింద పడి ఉన్నాడు. ఇద్దరు కన్నీళ్లు కారుస్తూ ప్రక్కనేకూర్చున్నారు, ఏడ్చే బాలుని ఓదార్చుతూ. ఎన్నివిధాల సముదాయించినా ఆ అబ్బాయి ఏడ్పు మానటం లేదు. "తాతా! తాతా!" అంటూ ఆ శవంమీద పడి హృదయవిదారకంగా రోదిస్తున్నాడు.

ఇంతలో ఇద్దరు రాజభటులు అక్కడికి వచ్చారు. వారిని చూసి చుట్టూ మూగిన జనమంతా ప్రక్కలకొదిగారు. "పాదుషా వారు వస్తున్నారు" అని హెచ్చరించారు భటులు.

గుర్రం దిగుతూనే కరుణానందుని చూసి కనులెగురవేశాడు అక్బరు; కపట వినయంతో నమస్కరించాడు. "విజయోస్తు మహారాజా" అని దీవించాడు కరుణానంద్. చక్రవర్తిని చూచి భయంతో లేచి నిల్చున్నాడు బాలుడు.

అక్బరు, "అబ్బాయీ! నీ కింకెవరయినా బంధువు లున్నారా?" అని ప్రశ్నించాడు.

వణుకుతూన్న కంఠంతో ఆ పిల్లడు జవాబిచ్చాడు: "లేరు ప్రభూ! నా సర్వస్వమూ ఈ తాతయ్యే. వస్తూంటే మా తాతను మీ కుక్క తరిమి తరిమి—" ఆపైన దుఃఖంతో అతని కంఠం పూడిపోయింది.

"ఔను. విన్నాము. మా కుక్క తరిమినందువల్ల మీ తాత పరుగెత్తలేక, నీరసంతో క్రింద పడి మరణించటం విచారకరం. నీకిక వేరు దిక్కు లేరు గనుక నీకు కావలసిన ఖర్చులన్నీ మా ఖజానాయే భరిస్తుంది. నీకేమీ లోటురాదు. ఇక నువ్వెంత ఏడిస్తేమాత్రం ఏం ప్రయోజనం? చనిపోయిన మీతాత తిరిగి రాడుకదా? ధైర్యం తెచ్చుకుని ఎవరి దగ్గరయినా బుద్ధిగా చదువుకుని బాగుపడు" అని ఆ బాలుని పరికించాడు అక్బరు.

బాలుడు కన్నీళ్లతో తన తాతవేపే చూస్తూండటం గమనించి, "నీ పేరు?" అనడిగాడు.

"సుధీరశర్మ" అన్నాడతడు.

"మీరు బ్రాహ్మణులా?" అని ప్రశ్నించాడు అక్బరు.

"ఔనండీ. మా అస్తంతా పోవటం చేత నేనూ, మా తాతయ్యా యాయవారం చేసుకు బ్రతికేవాళ్లము. మళ్లీ డబ్బు పోగు జేసుకుని నన్ను వృద్ధిలోకి తెస్తాననీ, పని చేయనీక, కరుణానందుల దగ్గర చదువు చెప్పిస్తాననీ తరుచు మా తాత అనేవాడు. ఇంతలో ఓ...ఓ...", అని ఏడ్వసాగాడు సుధీర్.

"ఇప్పుడయినా నీకేం ఫరవాలేదు. ఆయన దగ్గరే చదువుకోవచ్చు. ఇదిగో వారుకూడా ఇక్కడే ఉన్నారు. ఏం స్వామీ! బ్రాహ్మణబాలుడేగా?"

"అవశ్యం! అట్లాగే చెబుతాను రాజా! రా నాయనా! సుధీరశర్మా!" అని చేరదీసుకున్నాడు కరుణానంద్.

"నీకు కావలసిన దుస్తులూ వగైరాలకు సొమ్ము కొంత కావాలిగా? మాతో ఖజానాకి రా... వారింట్లోనే ఉందువుగాని..." అంటూ గుర్రమెక్కాడు పాదుషా.

"వెళ్లిరా...నాయనా!" వెనుదిరిగాడు కరుణానంద్.

రాజాజ్ఞమీద శవదహన సంస్కారాలు చూడబోయారు రాజభటులు, కొందరు బ్రాహ్మణుల సహాయంతో.

## 5

అక్బరు చక్రవర్తి రహస్యాలోచనా మందిరంలో అతని కౌగిలిలో ఉన్నాడు సుధీర్. అతని తల వాత్సల్యంతో నిమురుతూ అక్బరు అన్నాడు: "ఎంత చక్కగా నటించావు, షోకియాన్! ముమ్ముందుకూడా జాగ్రత్తగా ప్రవర్తిస్తావు కదూ? నీ మేలు నేను మరువను సుమా! యావజ్జీవితమూ నిన్ను నాతో సమానంగా గౌరవించేటట్లు చేస్తాను. అక్బరు ఆడి తప్పడని ఎరుగుదువా? కుశాగ్ర బుద్ధి శాలివనీ, రాజభక్తుడవనీ నిన్నీపనికి నియోగిస్తున్నాను. అదేమిటో మరొక్కసారి చెపుతున్నా. జాగ్రత్తగా విను. విద్యాగర్వంతో చక్రవర్తినే నిరాశపరిచిన ఆ బ్రాహ్మణ పిశాచము, కరుణానందుని ఎలాగైనా మోసగించి అతనినుంచే వేదశాస్త్రాలు నేర్చుకోవాలనే కోరిక నాలో బలీయంగా ఉంది. నా యీ నాటకంలో ముఖ్యపాత్ర ధరించావు నువ్వు. ఇంతవరకూ జరిగినది నాందిమాత్రమే. అందులో విజయుడవయ్యావు నీవు. ఇకముందు ఆ కరుణానందుని దగ్గరకూడా మెలకువతో మెలగి అతని వద్ద ఆ వేదాంత రహస్యసూక్తులూ, శ్లోకాలూ చక్కగా నేర్చుకుని తిరిగివచ్చి నాకు నేర్పుతావని గంపెడాశతో ఉన్నాను. కలిగే నా హృదయ పరిణామములు నీమీదనే ఆధారపడి ఉన్నాయి. షోకియాన్! క్షణమైనా వృథా చేయక జాగ్రతగా చదివి, ఆయన చెప్పినదంతా నీ హృదయ దర్పణంపై ప్రతిఫలింపజేసుకోవాలి సుమా! ఏనాడూ నువ్వు తురుష్కుడవనే రహస్యం వెల్లడి చెయ్యకుమా!"

ఈనాటి
విజయ సాధనకు,
రేపటి
భద్రతకు-
పొదుపుచేసి,
మదుపు పెట్టండి

ఇలా ఎన్నెన్నోవిధాల బోధిస్తూన్న పాదుషా పాదాలకు సలాముచేస్తూ సుధీర్ గంభీరంగా అన్నాడు: "జహాపనాహ్! ఏనాటికైనా నా శరీరాన్ని మీకోసమే త్యాగం చెయ్యాలనీ, సాటిలేని రాజభక్తుడను కావాలనీ మా అమ్మ ఎప్పుడూ అంటూండేది. న్యాయం తప్పనంతవరకూ ఏ పరిస్థితుల్లోనైనా ఆమె ఆజ్ఞే నా కర్తవ్యం. ఇంతకుమించి నే నింకేమీ చెప్పలేను ప్రభూ!"

"సరే, షోకియాన్! ఇప్పటికే ఆలస్యమైంది. జయప్రదంగా పని పూర్తిచేసుకుని క్షేమంగా తిరిగిరా. వెళ్లు" అని ఆశీర్వదించాడు అక్బరు.

ఉత్సాహంతో బయలుదేరాడు షోకియాన్. అంతులేని ఊహలతో అతడు వెళ్లిన వైపే చూస్తూ కూర్చుండిపోయాడు అక్బరు చక్రవర్తి. అతడు పన్నిన వ్యూహంలో విజయాన్ని సాధించి ఆనందలక్ష్మినే వరిస్తాడో, విఫల మనోరథుడై అవమానాంబుధిలోనే మునుగుతాడో ఎవరికెరుక!

## 6

విచార సంతోషాల విభేదం వ్యక్తంకేగాని

కాలానికి లేదు గదా? అష్ట సంవత్సరాలు కాల ప్రవాహంలో కొట్టుకుపోయాయి. ఈ ఎనిమిదేళ్లలోనూ చెప్పదగినంత మార్పులేమీ రాలేదు.

కరుణానందుడు చెప్పే ప్రతి విషయాన్నీ ఎంతో జాగ్రత్తగా వింటూ, శ్రద్ధగా నేర్చుకుని సాటివారి కాదర్శప్రాయుడై గురువుగారి కాప్త శిష్యుడయ్యాడు సుధీర్.

అతని సౌశీల్య సౌందర్యాకర్షణ అతనికి తెలియకుండానే కాదంబిని లేత హృదయాన్ని దోచుకున్నది. వినూత్న యౌవన సుందరి కాదంబిని, సుధీర్‌ను తనలో తానే ఆరాధించుకొని తన్మయురాలయేది. సుధీరుని సుందరరూప సుధలను అనుక్షణమూ గ్రోలి, అతని సన్నిధానమే తనకు పెన్నిధానమని భావించే దామె. అతని సర్వ చర్యలూ ఆమెకు మోహనదృశ్యాలుగా తోచేవి. అతని మృదుభాషణలు వినాలని ఆమె వీనులు సదా తపించేవి. అతని సందర్శనం కోసం ఆమె హృదయం వేగిరపడేది. ఆమె కన్నులెప్పుడూ అతని తెన్నులే వెతికేవి. ఇంతగా నిర్వచన మెందుకు? కాదంబిని సుధీర్‌ను గాఢంగా ప్రేమించింది. అప్రయత్నంగా సుధీర్, కాదంబినీ హృదయ సామ్రాజ్య చక్రవర్తి పదవి గాంచాడు!

సుధీర్‌కుమాత్రం కాదంబినిపట్ల గురుపుత్రికాభావం తప్ప మరో ఉద్దేశమేదీ లేదని చెప్పటాని కేమీ నిదర్శనం లేదు. అతని మనోభావాలు దేవరహస్యాలు. సముద్రమధ్యంలాగ అతని మనస్సగాధమైనది. అతడామెను ప్రేమిస్తున్నట్లే విధమైన చర్యలలోనూ వ్యక్తీకరించనైనా లేదు.

కాదంబినిమాత్రం అతని జ్యోతిర్మయ నేత్రాలు తనకోసమే వీక్షించి కాంక్షిస్తూన్నట్లూ, పైకి చెప్పలేని మూగ ప్రేమతో సుధీరుని మనస్సెప్పుడూ తననే వాంఛిస్తూన్నట్లూ భావించి తనలో తానే సంతుష్టి చెందేది.

కాదంబిని మనసెరిగిన కన్న తండ్రి కరుణానందు డేనాడో ఆమె మనోగతాభిప్రాయాన్ని గ్రహించాడు. కాదంబిని మనోరథం ఫలితం పొందాలనే ఆయన ఆశయమూ, చిరకాల వాంఛితమూనని కాదంబిని కనిపెట్టగలిగింది.

## 7

వేద, విద్యలలో మేధావియైన సుధీర్ గురువు దగ్గర సెలవు తీసుకోదలిచాడు. అందు కనుగుణంగానే అక్బరునుంచి ఆహ్వానం వచ్చింది—ఇక తనవద్దకు పంపమనీ, ఆస్థానంలో కవికుమార పదవి నిచ్చి పోషిస్తాననీ ఫర్మానా.

అక్బరు వార్త పంపని క్రితమే ఏదో పనిమీద కరుణానందుడు ఊరికి వెళ్లారనీ, వచ్చాక గుర్వాజ్ఞ పొంది తాను రాగలననీ చక్రవర్తికి ప్రత్యుత్తరమంపాడు సుధీర్.

ఈ వార్త విన్నప్పటినుంచీ కాదంబిని మనసులో కల్లోల తరంగాలు రేకెత్తాయి. ఆమెలో విచార రేఖలు పొడసూపాయి. దీర్ఘంగా యోచించి ధైర్యాన్నవలంబించింది. కడకు తానే అతన్ని కదిల్చి అభిప్రాయం తెలుసుకోవాలని సంకల్పించుకుని సుధీరుని సమీపించింది.

శాఖోపశాఖలతో, నిటారుగా నిలిచినట్లున్న ఒక చెట్టూ, దానిచుట్టూ అల్లిబిల్లిగా అలుముకుపోయిన అందమైన లతలూ, వాటికి చేరువలో ఆలోచనాధీనమనస్కుడై మౌనముద్రలో నిల్చిన సుధీర్...

"ప్రకృతి పరిశీలనలోపడి పరిసరాలను మరిచినట్లున్నావే సుధీర్?" కాదంబిని పలకరింతతో కళ్లు తిప్పి ఆమెను చూశా డతను.

"సుధీర్! ఆ తరులతలు చూస్తూంటే నీకేమనిపిస్తోంది?" కాదంబిని ప్రశ్నించింది.

"'నిరాశ్రయా న శోభంతే పండితా, వనితా, లతాః' అనే గురువాక్యం స్ఫురణకి తెస్తోంది. అది ఎంత మనోహరంగా ఉన్నదో గమనించావా?" అన్నాడు సుధీర్.

"ఔను. సదాశ్రయరి లభించకపోతే రాణించవు మరి. అందులో ఈ లత తన జీవితాశయుణ్ణి పొందటంలో ఔన్నత్యమే సాధించగల్గింది."

"వినోదంగా వివరిస్తున్నావు కాదంబినీ!"

"వివరిస్తున్నానా? లేదు. వి—వరించాను సుధీర్. నీకు తెలియనిదేముంది? ఈ లత తన జీవనాధారమైన ఆ పటిష్ఠ వృక్షాన్ని ఆవరించేముందు ఏ భాషలో సంప్రతించిందో, ఎటువంటి అంగీకారాన్ని ఎలా పొందగలిగిందో నావంటి ముగ్ధలకి తెలియజేస్తే యెంత బాగుండును!"


"నీ ధోరణి విచిత్రంగా ఉంది కాదంబినీ. నీవు ముగ్ధవెందుకయ్యావు? విద్యాజ్ఞాన విభూషితురాలవైన నీవు మానినీజన మాణిక్యానివి."

"ఇలా ఆజన్మాంతమూ నీ మెప్పు పొందుతూ భవదీయ హృదయరంజనినై మనలేనినాడు, నా సర్వసామర్థ్యాలూ వృథాకదా! పూవు నీవైతే తావి నేనై, భాష నీవైతే భావాన్నినేనై, సృష్టిలో ఏకీభవించిన సమస్త అనుబంధాలూ మన స్నేహానికి చిన్నెలై, మన జీవితమంతా వెన్నెలై, ఆనందంగా విహరించే మధుర వేళలు చేరువ కావా? సుధీర్, నీకూ అలా ఉండదా?" అంటూ తన ప్రేమ నతనికి నివేదించింది. తనను భగ్న ప్రణయినిని చేయవద్దని జాలిగా ప్రార్థించింది.

అందుకు సుధీర్ నిరుత్తరుడై స్తంభించుకుపోయాడు. అతని కనులనుంచి ఆణిముత్యాల్లాగ కన్నీళ్లు జలజలా రాలసాగాయి. రుద్ధస్వరంతో, తడారిన పెదిమలతో మెల్లగా చెప్పాడు: "నేను నీ పవిత్ర ప్రేమ కనర్హుణ్ణి కాదంబినీ! క్షమించి నన్ను మరిచిపో."

"సుధీర్! నాకు నేనై నీముందు నా ప్రేమను వెల్లడించానన ఈ నిరాదరణ? నిన్ను నేనెంతగా ప్రేమిస్తున్నానో గ్రహిస్తే నీవిలా అనగలవా? అదీకాక, నీకిష్టమైతే నిన్నభ్యంతర పెట్టేవారు ఎవరున్నారు? నా యిష్టమే నాన్నగారి ఇష్టమని నీకే తెలుసుగదా? నాలో ఉన్న ఏ లోటు నిన్నిలా విధంగా మాట్లాడించింది? నేను కురూపినా? గుణహీననా? లేక కులహీననా? చెప్పు, సుధీర్, నువ్వు నన్నసలు ప్రేమించనే లేదా?"

"నన్నెంతగా అపార్థం చేసుకున్నావు కాదంబినీ! గుణశీలరూపసంపదలలో నిన్ను మించినవారెవరు? ఇక ఈ భూమండలంలో, నాకు ప్రియతమమైనవాటిలో మొదటిదానవు నీవేనని నేను నిన్నెలా నమ్మించగలను? నిన్ను పొందగోరటం గగనకుసుమా న్నాశించటమేనని తెలిసికూడా నీ నుంచి మళ్లించుకోలేని నా దౌర్బల్యాన్ని నేను నీకెలా వివరించగలను? అంతేకాక స్వార్థపరుల ప్రోత్సాహంతో సత్యశీలుడైన బ్రాహ్మణుని వంచించట మెంత మోసకార్యమో, దాని ఫలిత మేవిధంగా పరిణమిస్తుందో ఊహ కతీతమై



చేపల వేట

చిత్రం—డి. మోహన్‌రావు (సికిందరాబాదు)

మనసుని వేధిస్తోంది" అని చెబుతూ విషాదమే రూపొందినట్లున్న సుధీర్‌వంక కాదంబిని తీక్ష్ణంగా తిలకించి, కఠినంగా పలికింది:

"అంతగా నన్ను ప్రేమిస్తున్నప్పుడు, నీకు ప్రతిబంధకంగా నున్న స్వార్థపరులెవరు? సుధీర్! భగవంతుడానగా నీవు నిజం చెప్పకపోతే దేవాలయంలో వెలిగే దీపం ఆర్పినట్లే—"

"కాదంబినీ.....!!"

"అంతే సుధీర్! నా ప్రేమపర్యవసాన మీ వేళతో పూర్తిగా నేను తెలుసుకోవాలి. నా ప్రణయకుసుమం వికసించని మొగ్గవంటి మోడుజీవిత మిక గడపలేదు."

నీరసంగా నిట్టూర్పులు విడుస్తూ ఒకసారి నలువంకలా కలయజూసి, తన యావద్వృత్తాంతాన్ని ఆమెకు నివేదించాడు సుధీర్. తిరిగి యిలా అన్నాడు: "నీ యెదుట నిలువటానికైనా

అర్హతలేని యీ మోసగాణ్ణి విస్మరించి, నీ భావి జీవితాన్ని సుఖప్రదంగా చేసుకో."

అతని కథతో స్తంభించుకుపోయిన కాదంబినికీ మాటలు బల్లెపుపోటు లయ్యాయి. అభిమానంతో ఆమె ముఖం జేవురించింది. కంపిస్తూన్న అధరాలతో కాదంబిని యిలా అంది:

"ఆడదాని మనసు తెలుసుకోలేక ఎంత తేలికగా మాట్లాడుతున్నావ్, సుధీర్! పావనస్త్రీ, మనోవాక్కాయ కర్మలా ఒక్కనికే ప్రేమ నర్పించగలదనీ, ఏ పరిస్థితుల్లోనూ ఆమె హృదయంలో వేరొకనికి చోటీయలేదనీ విజ్ఞానివైన నీవు గ్రహించలేకపోవటం శోచనీయం."

ఇంకా ఏమో అనబోతూండగా సుధీర్, "మన్నించు కాదంబినీ! హృదయోద్వేగంలో నాలోని యుక్తాయుక్త విచక్షణ జ్ఞానం నశించింది. పవిత్రమైన నీ మాటలు ఫలించక మానవు. నన్ను తీవ్రతరంగా శపించు. నీ యిష్టం వచ్చినట్లు శిక్షించు" అన్నాడు.

అతడు తన వాక్యాల నింకా ముగించలేదు. ఇంతలో "బ్రాహ్మణవంచనకు పాల్పడిన పాదుషా పన్నిన వ్యూహాన్ని పారనీయకపోవటమే ఇందుకు తగిన శిక్ష" అని మేఘగర్జన వంటి స్వరంతో గంభీరంగా వినబడిన మాటలు విని చకితులై వెనుదిరిగి చూశారు, కాదంబినీ సుధీరులు.

జ్యోతిర్మయంగా వెలిగిపోతూన్న గురువుగారి కళ్లల్లోకి చూడలేకపోయాడు సుధీర్. "నన్ను క్షమించరా, మహాత్మా?" అంటూ గురుచరణాల పైపడి వెక్కి వెక్కి ఏడ్వసాగాడు సుధీర్.

"విచారించకు నాయనా! జరిగినదేదో జరిగింది. నువ్వుమాత్రం నీవు నావద్ద నేర్చిన విద్యను చక్రవర్తికి చెప్పనని మాటియ్యగలవా?" అన్నాడు కరుణానంద్.

గురువుగారి ప్రశ్నకు ధీరస్వరంతో సుధీర్ యిలా అన్నాడు: "గురుదేవా! అజ్ఞానప్రాయంలో అక్బరు కుట్రను తెలుసుకోలేక పోయాను. అతని పట్ల నా కుగల భక్తిభావాన్ని ప్రదర్శించుకోవాలనే తలంపు ఇందుకొడంబడజేసింది. రాజాజ్ఞ ఎటువంటిదైనా సరే నెరవేర్చి, ఆయన అభిమానానికి పాత్రుణ్ణి కావాలనే కాంక్షవల్లా, తరతరాలనుంచీ రాజుకోసం ప్రాణాలకైనా వెనుదీయని మా తండ్రి తాతల త్యాగభావాలు నాలో నెలకొనడంచేతా న్యాయాన్యాయాలు విచారించలేని పన్నెండేళ్ల వయస్సులో కేవలం చక్రవర్తి మెప్పుకోసం సాహసంతో ఈ కపట నాటకంలో పాల్గొన్నాను. మీ వద్దకు వచ్చిన తర్వాత, మహాత్ములైన మీ సాహచర్యాన, మీ సద్బోధనల ఫలితంగా నా మనసు తిరిగిపోయి, నా తప్పు నాకు బోధపడింది. ఆనాటి నుంచీ నాలో నేను, చెప్పలేని ఆవేదన పొందే వాణ్ణి. కపటం తెలియని విజ్ఞానావతారులైన మీరు నా కన్నిశాస్త్రాలూ ఎంతో శ్రద్ధగా నేర్పుతూన్నప్పుడల్లా మీకు తలపెట్టిన మోసాన్ని తలుచుకుని ఒక్కొక్కసారి భయంతో వణికి పోయేవాణ్ణి. హృదయాన్ని ఎంత చిక్కబట్టుకున్నా చివరకు కాదంబిని ముందు మాత్రం మరుగుపరచలేక పోయాను. నా చరిత్ర విని కూడా దయతో నన్ను క్షమించిన మీ హృదయ వైశాల్యాన్ని ఎంతగా అభినందించాలో నాకే తెలియటంలేదు. గురుదేవా! ఇంక సెలవీయండి. మరోమాటు ప్రమాణపూర్వకంగా చెబుతున్నాను. మీరు నాకు నేర్పిన విద్యలలో ఒక్క అక్షరమైనా ఎవరికీ చెప్పను... కొన్నాళ్లలో మీరే తెలుసుకోగలరు... కాదంబినీదేవీ! సెలవు...... గురువరా! సెలవు...." అంటూ గురుపాదాలకు ప్రణమిల్లి, కన్నీళ్లతో కాదంబినివంక చూస్తూ వెనుదిరిగి అతివేగంగా ఆశ్రమాన్ని దాటి సుధీర్ వెళ్లిపోయాడెక్కడికో.

## 8

అక్బరు చక్రవర్తి తన అంతఃపురంలో ఉండగా అతని భటులు సుధీర్‌ను బంధించి అక్కడికి తీసుకువచ్చారు. సుధీర్‌ను చూస్తూనే ఆశ్చర్య సంతోషాలతో కూర్చున్న చోటునుంచి లేచి, "ఎన్నాళ్ల కెన్నాళ్లకి షోకియాన్!! అదేమిటలా పిచ్చివాలకంతో నీరసపడిపోయావు?" అన్నాడు బిగ్గరగా, ఉత్సాహంగా పాదుషా. అందుకు సుధీర్ ఏవిధమైన జవాబూ చెప్పకపోగా పాదుషా వంక చూడనైనా లేదు!

అతని ప్రవర్తన కాశ్చర్యపడిన చక్రవర్తి తన భటులవంక ప్రశ్నార్థకంగా చూశాడు. పాదుషా భావాన్ని గ్రహించిన భటులు తమ ప్రభువుకు నమస్కరిస్తూ, సుధీరును గురించి తమకు తెలిసిన యావద్వృత్తాంతాన్నీ విన్నవించారు. పిచ్చివాలకంతో సుధీర్ వీధులంట పడిపోతూంటే, ఎవరో పలకరించారనీ,అతనినుంచి సమాధానం గ్రహించలేక ఊరుకున్నారనీ, ఎండ రెన్నివిధాల ప్రశ్నలడిగినా, ఎన్నిరకాలుగా మాట్లాడించినా, సుధీర్ మారుపలకటం లేదనీ, పాదుషాకు అంతరంగికుడు కావడంచేత ఇక్కడికి తీసుకువచ్చామనీ భటులు చెప్పిన సంగతులు వింటూంటే, చక్రవర్తికి మతి పోతున్నట్లనిపించింది. ఏమీ తోచక క్షణమాత్రకాలం ఆలోచించి, సుధీర్‌ను అక్కడ వదిలి భటులను పొమ్మని ఆజ్ఞాపించాడు.

చక్రవర్తి సుధీర్‌ను మాట్లాడించాలని ఎంతో శ్రమపడ్డాడు. లాలించి, బెదిరించి, లక్షలాది ఆశలు చూపించాడు. అయినా సుధీర్‌ను పలికించలేకపోయాడు. తన పదేళ్ల నిరీక్షణా ఈవిధంగా వ్యర్థమైపోయినందుకు నిరాశతో ఓటమితో అక్బరు నేలకూలాడు. అయినా, అసలేం జరిగిందో సుధీర్ చెప్పకుండా దాస్తున్నాడని, అతనిచేత మాట్లాడించటానికి అనేక విధాల హింసించాడు పాదుషా.

ఉక్కుతునకల్లాంటి కొరడాలతో రాజభటులు కొడుతూంటే, శరీరమంతా తూట్లు పడి రక్తధారలు కాల్వలు కడుతూంటే, కన్నీళ్లతో ఆక్రందిస్తూ అట్లాగే భరించాడుగాని, సుధీర్ నోటివెంట ఒక్క శబ్దమైనా వెలువడలేదు. మూర్ఛితుడైన సుధీర్‌ను వైద్యుని వద్దకు తీసుకువెడుతూంటే, దిగ్భ్రమచెంది, రెండు చేతులతో తలను పట్టుకుని, స్తబ్ధుడై నిలువబడిపోయాడు అక్బరు నిమీలితనేత్రాలతో.

## 9

కన్నులు తెరిచి చూచేసరికి, ఎట్టయెదుట భీకరాకారంతో కరుణానంద్. అసలే పెద్దవైన అతని కళ్లిప్పుడు అగ్నిగోళాల్లా ఉన్నాయి. కోపంతోనూ, దుఃఖంతోనూ కంపించిపోతున్నాడాయన. పళ్లు పటపటా కొరుకుతూ అక్బరువంక చూస్తూ అన్నాడు: "వంచకశ్రేష్ఠుడా!"

తాను కలగాంచటం లేదనీ, యథార్థంగానే



పూలకోసం

చిత్రం—కాటూరి కృష్ణమూర్తి

(నూతక్కి)

కరుణానందుడు అక్కడ ఉన్నాడనీ గ్రహించి, ప్రయత్నంమీద తనను తాను సంబాళించుకున్నాడు చక్రవర్తి. "కరుణానంద్" అని పిలిచినాడు, మెల్లగా.

"కరుణానందుడు మరణించాడు. ప్రళయానందుడు ప్రభవించాడు. తురుష్కచక్రవర్తీ! కోపమెరుగని నాలో కోపానలం రగుల్కొల్పావు. నన్ను మోసగించి, నానుంచే విద్య నేర్చుకోవాలని కుట్రపన్ని, నన్ను వంచించావు. నీ కపట నాటకంలో కథానాయకుడైన సుధీర్, తన తప్పు తెలుసుకొని పశ్చాత్తాపంతో ఎక్కడికో వెళ్లిపోయాడు. అమాయక హృదయంతో అతన్నెంతగానో ప్రేమించిన నా ఏకైక పుత్రిక కాదంబిని నిజం తెలిసి నిరాశా నిస్పృహలతో నేల వ్రాలింది. ప్రియ భార్యను పోగొట్టుకున్న

# వారఫలాలు

## 15–5–63 మొదలు 21–5–63 వరకు

### పెద్దిభొట్ల కోటయ్యశాస్త్రి

## మేషం

**(అశ్వ. భర. కృత్తి 1 పా.)**

ఈ సమయంలో మీకు ఆధిపత్యం అంటూ ఉండదు. ఎదుటివారు లోబడి మీ మార్గాన్ని అనుసరించాలన్న పట్టుదల మాత్రం కూడదు. ధన సంబంధమైన ఆటంకాలు తొలగి, తలచిన పనులు సక్రమంగా నెరవేరుతవి. ఉద్యోగాభివృద్ధికి, నూతనోద్యోగములకు ప్రయత్నించతగు సమయం. అవకాశాలు బాగున్నవి. వ్యాపారంలో మీ యోచనలు ఫలిస్తవి. శుభ సంతోష కార్య కలాపాలతో కుటుంబ ఖర్చులు పెరుగుతవి. విద్యలలో విజయం, సంఘంలో గౌరవం లభిస్తవి. జాతకబలం చాలని కొందరికి, శత్రు రోగ ఋణ పీడలు సంభవిస్తవి. ప్రయాణాలలో సర్పదర్శనం, జంతుభయం కలుగు సూచనలు ఉన్నవి.

## వృషభం

**(కృత్తి 2,3,4పా.,రోహి.,మృగ 1,2 పా.)**

గ్రహబలం బావుంది. మీ ఆశయాలకు తగిన అవకాశాలు లభిస్తవి. వస్తువాహన సంపదలు సమకూరుతవి. అధికారవర్గంతో కాగల వ్యవహారాలు అనుకూలంగా నెరవేరుతవి. వృత్తి వ్యాపారాలలో ఇంతకుముందు కనుపిస్తున్న ప్రతిబంధకములు తొలగి మార్గం సుముఖంగా ఉంటుంది. రాబడి పెరుగకపోయినా అవసరములకు లోటు ఉండదు. అనారోగ్యములు తొలగి కుటుంబంలో స్వస్థత సమకూరుతుంది. శుభ వార్తలంది ప్రయాణాలు సాగుతవి. సజ్జన స్నేహాలతో, సాహిత్యగోష్ఠులతో సుఖంగా కాలం సాగిపోతుంది.

## మిథునం

**(మృగ 3,4 పా.,ఆరు, పున 1,2,3 పా.)**

వ్యావహారిక తొందరలు, ఆర్థిక ఇబ్బందులు ఏకమై మీ ఓర్పును, మీ శక్తిని పరీక్షిస్తుంటవి. దైవానుగ్రహమున అన్నిటిని సమర్థించుకొని గౌరవం కాపాడుకోగలుగుతారు. ప్రయాణమూలక ధనవ్యయం, స్వల్ప అనారోగ్యం కలుగుతవి. హృద్రోగులు జాగ్రత చూపవలసిన సమయం. ఉద్యోగ వ్యాపారాలలో కొంత ప్రతికూలతను ఎదుర్కొనవలసి వస్తుంది. అసూయపరులు ఏదో రూపంలో బయటపడుతుంటారు. నిబ్బరం అవసరం. శుభకార్య నిర్వహణలకై కొందరికి ఆస్తిపాస్తులు అమ్మడం, ఋణం తేవడం సంభవిస్తుంది. విద్యలలో విజయం, సంఘ గౌరవం లభిస్తవి. తల్లికి స్వల్ప అనారోగ్యం సూచిస్తుంది.

## కర్కాటకం(పున 4 పా. పుష్య. ఆశ్రే.)

ఇంతకుముందు శ్రమపడిన వ్యవహారాలలో ఫలితం సమకూరే సమయం వచ్చింది. క్రమంగా అట్టి అవకాశాలు, అనుకూల పరిణామాలు లభిస్తవి. శత్రుబలాన్ని వెనుకకు మరలించి సంఘబలాన్ని సమకూర్చుకోగలుగుతారు. వృత్తి ఉద్యమాభివృద్ధికై చేయు యోచనలు ఫలిస్తవి. గౌరవంతోబాటు ఆదాయమును పెరుగుతుంది. శుభకార్యాలోచనలు సుముఖంగా కలిసివస్తవి. కుటుంబంలో శుభకార్య నిర్వహణ, వివాహము, వివాహితులకు సంతానము, వస్త్రకలాభం, విద్యలో విజయం, రాజకీయాలలో ఉన్నత పదవులు మొదలగు శుభములు సమకూరుతవి.

## సింహం (మఖ, పూ.ఫ., ఉ. ఫ. 1 పా.)

స్నేహంపట్ల మించిన మమకారాలు తగవు. మోసాలను తెలిసికొని మెలగాలి. జూదం, స్పెక్యులేషన్‌వంటి వ్యాపారాలపై భ్రాంతి కలుగుతుంది. స్నేహితులు అట్టి వాతావరణంలోకి లాగుతారు. జాగ్రత, పరిమితి అవసరం. ఉద్యోగ వ్యాపారాలలో, వ్యవహారాలలో ఇంతకుముందు కన్నా కొంత అనుకూలత. గొప్పవారి ప్రోత్సాహ సహకారాలు, అధికారుల ఆదరాభిమానాలు లభిస్తవి. కుటుంబంలో తరుచు అనారోగ్యములు, అదనపు ఖర్చులు తప్పవు. అయినా అట్టివి మీ సుఖసంతోషాలకు అడ్డురావు. విద్యార్థులు అనుకూల వార్తలు వింటారు. శుభములగూర్చి ప్రయాణాలు సాగుతవి.

## కన్య

**(ఉ.ఫ.2,3,4పా., హస్త, చిత్త1,2 పా.)**

ఇతరుల వ్యవహారాలలో జోక్యం, ప్రతిపక్షంతో కలహం పనికిరావు. పట్టుదలలకు, ప్రతీకారాలకు సమయంకాదు. కార్యసాధనకు సమర్థతకన్నా ఉపాయం అవసరం. మీ విజ్ఞానాత్మకమగు కృషి వ్యాపార రూపంలో కొనసాగి

---

దుఃఖం, ప్రాణసమానమైన కూతురిని చూసుకుని మరువదలచి, అన్ని ఆశలూ ఆమెమీద పెట్టుకుని మనసు కుదుటపరుచుకున్నాను. మా ప్రశాంత జీవితంలోకి పేరువుడుగులాగ నువ్వు దాపురించి, సదీర్‌ని మా యింటికి పంపించావు. నీ పన్నాగాలేమీ పారలేదు సరికదా, సదీర్ మతి చలించింది. నా ప్రాణసమానురాలైన కాదంబిని నాకు దూరమైపోయింది. దుర్మార్గుడా! నా కడుపులో చిచ్చుపెట్టిన నీవూ, నీ సంతతులా శాశ్వతమా? భగభగమండే నా దుఃఖాగ్ని [illegible] దహించక విడుస్తుందా? భగ్న[illegible] సంతానం పోతే వచ్చే చిత్తక్షోభ [illegible] నువ్వుకూడా అనుభవించాలి. అనుభవి[illegible]... వార్ధక్యంలో నాకీ కడుపుకోతను కలిగించిన నీవూ, నీ సంపదలూ శాశ్వతమా? హో... కాదంబినీ... కాదంబినీ" అని ఆక్రందిస్తూ తరవేగంతో వెళ్ళిపోయాడు, కరుణానంద్.

నిర్విణ్ణుడై నట్లు నిల్చున్న అక్బర్, రొప్పుకుంటూ వచ్చిన భటుణ్ణిచూసి మరింత కంగారు పడ్డాడు. "ప్రభూ! ప్రభూ! షోకియాన్‌కి అసలు నాలుక లేదట మహారాజా! వైద్యులతన్ని పరీక్షచేసి చెప్పారు. మొదలంటా తెగగోసినట్లున్నదట."

"ఆఁ ఆఁ ఆఁ అల్లా!!" అంటూనే కూలబడిపోయాడు అక్బరు.

గోరుచుట్టుపై రోకలి పోటు. అపజయమెరుగని అక్బరు ఇప్పుడు భరించలేని అవమాన పరాభవాలను పొందాడు. అతని జీవితంలో మరువరాని దా సంఘటన....

కాని, కాలక్రమాన వార్ధక్యం పైబడినకొలదీ, కరుణానంద్ కల్లోలగాథ పాదుషా విస్మరించి ఉంటాడు. లేకపోతే ప్రియకుమారుని ప్రేయసిని సజీవసమాధిగావించజేసి, తనయుణ్ణే తపించజేస్తాడా? సంప్రదాయవిరుద్ధంగా చట్టాన్ని వ్యతిరేకించలేక, అనార్కలిని అంతమొందించజేసి, కుమారుని వేదన చూసి సహించుకోగలిగాడా? దానికీ, దీనికీ ఏమి సంబంధం? అనుకోవచ్చును. భగ్న ప్రణయంలో రెంటికీ అవినాభావ సంబంధం లేకపోలేదుగదా!?

ఏది ఏమయినా యుద్ధజీవితంలో అపరాజితుడైన పాదుషా నిజజీవితంలో మాత్రం మానసికంగా ఓటమిని పొందాడు. యావద్భారత చక్రవర్తి అక్బరుసార్వభౌమునకే వ్యథలూ ఓటమి తప్పనప్పుడు సామాన్యుల శ్రమలు చెప్పేదేమిటి!

★